జోరుగా పూడికతీత పనులు

- పలు గ్రామాల చెరువులు, కుంటల్లో పెరగనున్న భూగర్భజలాలు
- పొలాల్లోకి పూడిక మట్టిని తరలించుకుంటున్న రైతులు


ట్రాక్టర్లలో పూడికమట్టిని నింపుతున్న రైతులు


పొలంలో ఒండ్రు మట్టిని చదును చేస్తున్న రైతు

అర్వపల్లి : ఉపాధిహామీ పథకం పనుల్లో భాగంగా ఆయా గ్రామాల్లోని చెరువుల్లో పూడికతీత పనులు జోరుగా సాగుతున్నాయి. అయితే రైతులు మండల వ్యాప్తంగా చెరువులోని పూడిక మట్టిని పొలాలకు తరలించే పనులు చేపడుతున్నారు. ఈ పథకం ద్వారా ఉపాధి కూలీలు చెరువుల్లో పేరుకుపోయిన ఒండ్రుమట్టిని తవ్వుతుండగా రైతులు తమ సొంత ట్రాక్టర్ల ద్వారా పొలాలకు తరలించుకుంటున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా చెరువుల్లో పూడిక తీత పనులు చేపడుతుండడంతో కూలీలకు ఉపాధి లభిస్తుంది. వేసవిలో కూలీ దొరకని సమయంలో ఉపాధి పనుల ద్వారా ఎంతో లబ్ధి చేకూరుతుంది. ఈ మట్టి తరలింపుతో నేల స్వభావం, గుణగణాలు మెరుగుపడేందుకు దోహదపడతాయని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.

10గ్రామాలకు పైగానే పూడికతీత పనులు..

జాజిరెడ్డిగూడెం మండలంలోని కాసర్లపహాడ్, కుంచమర్తి, ఉయ్యాలవాడ, సూర్యానాయక్‌తండా, తిమ్మాపురం, జాజిరెడ్డిగూడెం, బొల్లంపల్లి, కోడూరు తదితర గ్రామాల్లో ఉపాధి పథకంలో చెరువులు, కుంటల్లో పూడికతీత పనులు ఎక్కువగా జరుగుతున్నాయి. దీంతో ఆయా గ్రామాల రైతులు తమ భూముల్లో సారం పెరిగి పంట దిగుబడి అధికంగా రావడం కోసం మట్టిని తమ పొలాలకు తరలిస్తున్నారు. నిస్సారంగా ఉన్న చెలక, పొలాలకు మట్టిని తరలిస్తూ సారవంతంగా మార్చుకుంటున్నారు. అలాగే సాగు వనరుల్లో ఉన్న పూడిక తీతతో చెరువుల్లో నీటి నిలువ సామర్థ్యం పెంపునకు అవకాశం కలుగుతుంది. మండల వ్యాప్తంగా నిత్యం వందలాది మంది కూలీలు రైతులు పొలాలకు ఒండ్రు మట్టిని తరలించే పనుల్లో నిమగ్నమయ్యారు.

20ట్రాక్టర్ల ఒండ్రు మట్టిని పొలంలో పోయించా



పంటలు అధిక దిగుబడి రావడం, భూముల్లో సారం పెరగడం కోసం మాపొలం, చెలకలోకి ఇప్పటి వరకు చెరువు నుంచి 20ట్రాక్టర్లకు పైగానే ఒండ్రుమట్టిని పోయించాను. మాగ్రామంలో ఎక్కువ మంది రైతులు ఈమట్టిని పొలాలకు తరలిస్తున్నారు. దీంతో పంటదిగుబడి పెరగనుంది.

– నల్లకుంట్ల రవికుమార్, రైతు, కాసర్లపహాడ్

నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది



ఉపాధిహామీ పథకంలో ఎక్కువగా ఈసారి చెరువులు, కుంటల్లో పూడికతీత పనులకు ప్రాధాన్యం ఇచ్చాం. చెరువుల్లోని ఈ ఒండ్రు మట్టితో రైతులకు ఉపయోగం కాగా, పూడిక తరలింపు మూలంగా చెరువులు, కంటల్లో నీటి నిలువ సామర్థ్యం పెరుగుతుంది. పూడిక తొలగింపుతో రెండు రకాల ప్రయోజనాలు కలుగుతున్నాయి.

– సీహెచ్.ఉపేందర్, ఉపాధిహామీ పథకం, ఏపీఓ

ప్రకృతిపై దాడి.. మనుగడకే ప్రమాదం

- విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి


యోగా శిక్షణ తరగతుల్లో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

భానుపురి(సూర్యాపేట) : ప్రకృతిపై మానవదాడి ఎంత మాత్రం సహేతుకం కాదని, ఇది మనుగడనే ప్రమాదమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సత్యసాయి ధ్యాన మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా శిక్షణ తరగతులను బుధవారం ఉదయం మంత్రి ప్రారంభించి మాట్లాడారు. భూ మండలంలో అన్ని జీవులు ప్రకృతి పరిరక్షణకు తాపత్రయ పడుతుండగా.. మనుషులు మాత్రం ప్రకృతిపై అన్ని వైపులా దాడులు చేసి తమకు తాను అంతరించే పరిస్థితిని తెచ్చుకుంటున్నారన్నారు. పైగా సృష్టిలో ఏ జీవికి లేని అహం మనిషిని ఆవహించిందన్నారు. అన్నీ తమకే తెలుసంటూ అహంతో విరవీగే మానవులు చివరాఖరికి దారి తప్పి ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని అన్నారు. అటువంటి విపత్కర పరిస్థితుల నుంచి బయట పడేందుకు యోగా ఉపకరిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భిక్షమయ్య గురూజీ, డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, పెద్దిరెడ్డి గణేష్ తదితరులు పాల్గొన్నారు.


యోగా శిక్షణలో పాల్గొన్న సభ్యులు

అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం కేసీఆర్ పాలన

సూర్యాపేట రూరల్ : భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ స్ఫూర్తితో సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని కేటీ అన్నారం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రాజ్యాంగం దేశ ప్రజల్లో మనోధైర్యాన్ని పెంపొందించిందని ఆయన కొనియాడారు. అంబేడ్కర్ ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమం పథకాలు పరుగులు పెడుతుంటే ఆయన కన్న కలల సాకారానికి సీఎం కేసీఆర్ కార్పొరేట్ తరహాలో గురుకులాలు ఏర్పాటు చేసిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అనంతరం విగ్రహదాత ఆదిమళ్ల లక్ష్మమ్మ–గోపయ్య దంపతులను మంత్రి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్, ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడి భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా పూలమ్మ నియామకం


పూలమ్మకు నియామకపత్రం అందజేస్తున్న వెంకటేశ్వర్‌రావు

అర్వపల్లి : బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలిగా తిరుమలగిరి మాజీ జెడ్పీటీసీ పేరాల పూలమ్మ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం మండల కేంద్రంలో ఆమెకు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్‌రావు, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య నియామకపత్రం అందజేశారు. అనంతరం ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా పూలమ్మ మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన సంకినేని, జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, కడియం రామచంద్రయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, బంగారి, చల్లమల్ల నర్సింహ, దీన్‌దయాల్, మేడబోయిన యాదగిరి, కూర శంకర్, మారపాక రాములు, బైరబోయిన నాగయ్య, హనుమంతుయాదవ్, శ్రీనివాస్‌నాయక్, అశ్విన్, సోమయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ

చివ్వెంల(సూర్యాపేట) : హైదరాబాద్‌లోని రంగారెడ్డి కోర్టులో సీనియర్ న్యాయవాది రవికాంత్‌రెడ్డిపై జరిగిన దాడిని నిరసిస్తూ బుధవారం సూర్యాపేట బార్ అసోషియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ.. ప్రభుత్వం వెంటనే న్యాయవాదులు పరిరక్షణ చట్టాన్ని ఏర్పాటు చేసి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే శిక్షించాలని అన్నారు. కార్యక్రమంలో బార్ అసోషియేషన్ అధ్యక్షుడు గొండ్రాల అశోక్, ప్రధాన కార్యదర్శి పోలేబోయిన నర్సయ్య యాదవ్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ ఆపరేటర్ల సంఘం నూతన కమిటీ ఎన్నిక


ఎన్నికైన కార్యవర్గ సభ్యులు

నూతనకల్ : మండల కేంద్రంలో బుధవారం కేబుల్ టీవీ ఆపరేటర్ల సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా కూరేశం జగదీష్, ప్రధాన కార్యదర్శిగా యాస సోమిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా చింతరెడ్డి గోపిరెడ్డి, గౌరవ అధ్యక్షుడిగా రాగి బ్రహ్మచారిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేబుల్ ఆపరేటర్ల సమస్యల పరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జలగం శ్రీనివాస్, వెంకన్న ఉన్నారు.

అయ్యప్పస్వామి ఆలయం ఎదుట భక్తుల నిరసన


వినతిపత్రం అందిస్తున్న భక్తులు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని శభరినగర్‌లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులకు నూతన సభ్యత్వాలను అందించాలని డిమాండ్ చేస్తూ దేవాలయం వద్ద పలువురు భక్తులు బుధవారం నిరసన వ్యక్తం చేశారు. పట్టణంలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన అయ్యప్పస్వామి దేవాలయంలో పాలకవర్గంలోని కొంతమంది సభ్యులు నిధులు దుర్వినియోగం చేశారంటూ ఆరోపణలు రావడం, దేవాలయం ఆదాయ, వ్యయ లెక్కలు చూపాలని పలువురు భక్తులు డిమాండ్ చేశారు. లెక్కల విషయంలో అధ్యక్ష కార్యదర్శులు దాటవేస్తున్నారని ఇప్పటికైనా ఖర్చులు జమ వివరాలు చెప్పడంతో పాటు నూతనంగా భక్తులకు సభ్యత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేవాలయ కమిటీ సభ్యులు ఎవరు లేకపోవడంతో ఈ మేరకు దేవాలయ గుమస్తాకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పట్టణ గురుస్వాములు రాచకొండ దేవయ్య, గోలి సుధాకర్, వంకాయలపాటి శంకర్‌చౌదరి, రాచకొండ కృష్ణగౌడ్, చికూరి కృష్ణ, మాద వెంకన్నగౌడ్, జానయ్య, నరేంద్ర నాయుడు, గిరిగౌడ్, ఆంజనేయులు, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారు.

సిమెంట్ లారీ బోల్తా

మద్దిరాల : డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో ఓ సిమెంట్ లారీ బోల్తాపడిన సంఘటన మండల పరిధిలోని గోరెంట్ల శివార్‌లోని 365 జాతీయ రహదారిపై బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ నుంచి కరీంనగర్‌కు సిమెంట్ లోడ్‌తో వెళ్తున్న ఓలారీ మండల పరిధిలోని గోరెంట్ల శివార్‌లోకి రాగానే డ్రైవర్ నిద్రమత్తులోకి జారుకోవడంతో రోడ్డు కిందకు దూసుకెళ్లి బోల్తాపడింది. దీంతో లారీ డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడి ప్రాణాలు కాపాడుకున్నట్లు తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్


నూతనకల్ : ఇఫ్తార్ విందులో పాల్గొన్న జెడ్పీటీసీ దామోదర్‌రెడ్డి, ముస్లింలు


అర్వపల్లిలో దుస్తులు పంపిణీ చేస్తున్న ఎంపీపీ రేణుక, తహసీల్దార్ యాదగిరిరెడ్డి


మద్దిరాల : తహసీల్దార్ కార్యాలయంలో ముస్లింలకు దుస్తులు పంపిణీ చేస్తున్న రజాక్

నూతనకల్ : మత సామరస్యానికి ప్రతీక రంజాన్ అని జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మసీదులో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలకు పవిత్ర మాసం రంజాన్ అని, ముస్లింలు ఉపవాస దీక్షలు చేపట్టి అల్లా మన్ననలను పొందుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ తీగల కరుణశ్రీగిరిధర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమామల్లారెడ్డి, నాయబ్ తహసీల్దార్ శ్రీధర్‌నాయక్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్యయాదవ్, భూరెడ్డి సంజీవరెడ్డి, బద్దం ప్రశాంత్‌రెడ్డి, మసీద్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎండీ జహంగీర్, ఎండీ షకీల్, ఫజరుల్లా, మహిమూద్, రజాక్, ఖలీమ్, మహ్మద్ జానీ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలకు దుస్తుల పంపిణీ

తుంగతుర్తి : రంజన్ పండుగను పురస్కరించుకొని మండల పరిధిలోని అన్నారం గ్రామంలో సాదీలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న అబ్దుల్‌బారి తన తల్లిదండ్రులు అబ్దుల్ నబీ–రజియాల జ్ఞాపకార్థం బుధవారం స్థానిక మసీదులో ఇఫ్తారు విందును ఏర్పాటు చేశారు. అనంతరం గ్రామంలోని పేద ముస్లింలకు ఉచితంగా దుస్తులు, పండగ వస్తువులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అశోక్, ఎంపీటీసీ కృష్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, సీపీఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీను, దొంగరి శ్రీను, సోమశేఖర్, శ్రీను, వెంకన్న, యాదగిరి, ఉమర్, ముస్లింలు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : తెలంగాణ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని మున్సిపల్ వైస్‌చైర్మన్ సంకెపల్లి రఘునందన్‌రెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలో రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముస్లింలకు దుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమణారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్, రవీందర్, నరోత్తమ్‌రెడ్డి, కోఆప్షన్ షకీల్‌పాషా, యాకూబ్‌పాషా, సలీం, ఖాసిమ్, అమీర్‌ఖాన్, జావేద్ అలీ, ఇబ్రహీం, అబ్బాస్, రషీద్‌ఖాన్ పాల్గొన్నారు.


తుంగతుర్తి : అన్నారంలో ముస్లింలకు దుస్తులు పంపిణీ చేస్తున్న అబ్దుల్‌బారి కుటుంబ సభ్యులు

అర్వపల్లి : మండల కేంద్రంలో బుధవారం రాత్రి ప్రభుత్వం ఆధ్వర్యంలో ముస్లింలకు రంజాన్ సందర్భంగా దుస్తులను పంపిణీ చేసి ఇఫ్తార్‌విందును ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మీనర్సయ్యయాదవ్, తహసీల్దార్ పి.యాదగిరిరెడ్డి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, ఆర్‌ఐ కరుణాకర్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్‌లు జలేందర్‌రావు, పాష, కోఆప్షన్ సభ్యుడు హమీద్, ముస్లింలు, వీఆర్‌ఏలు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో అన్ని మతాలకు సమప్రాధాన్యం

మద్దిరాల : రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో అన్ని మతాలకు సమాన ప్రాధాన్యం కల్పిస్తుందని రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లింలకు ప్రభుత్వం నుంచి మంజూరైనా దుస్తులను పంపిణీ చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ షేక్ ఇంతియాజ్‌ఖాతూన్ రజాక్, తహసీల్దార్ అమీన్‌సింగ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, వడ్దాణం మధుసూదన్, పాషా, ముస్లింలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. మండల పరిధిలోని పోలుమల్ల గ్రామంలోని మసీదులో బుధవారం ప్రభుత్వం ఆధ్వర్యంలో తహసీల్దార్ అమీన్‌సింగ్ ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్ ముస్లిం మతపెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. అనంతరం తోఫాలను అందజేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, సర్పంచ్ శిలివేరు భవానీలింగరాజు, ఎంపీటీసీ ఏలేటి ఉమామల్లారెడ్డి, ఉపసర్పంచ్ లక్ష్మి, లింగారెడ్డి, ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతుల సంక్షేమమే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం


పెన్‌పహాడ్ : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ భిక్షం, జెడ్పీటీసీ అనిత


అర్వపల్లి : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ రేణుక, సోమేష్‌గౌడ్


మద్దిరాల : గుమ్మడవెల్లిలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ ఉపేంద్ర


నాగారం : కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైస్‌ఎంపీపీ మణిమాల

పెన్‌పహాడ్ : రైతు సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీపీ నెమ్మాది భిక్షం, జెడ్పీటీసీ మామిడి అనితఅంజయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా గ్రామగ్రామాన కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, 24గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీఓ బాణాల శ్రీనివాస్, ఏఓ కృష్ణసందీప్, ఆర్‌ఐ స్వప్న, ఏపీఎం అజయ్‌నాయక్, సీఈఓ సోమ్లానాయక్, మండల కోఆప్షన్ మెంబర్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

చివ్వెంల(సూర్యాపేట) : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని రోళ్లబండతండా, జగనాతండాల సర్పంచ్‌లు బానోతు బుజ్జి, ధరావత్ జ్యోతి అన్నారు. బుధవారం మండలంలోని ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో వాల్యతండా సర్పంచ్ ధరావత్ శిరీష్, ఎంపీటీసీ ధరావత్ ముత్తమ్మ, సీసీ బానోతు వెంకన్న, ఉపసర్పంచ్‌లు ధరావత్ నాగు, ధరావత్ వీరన్న, రైతులు రవీందర్‌నాయక్, ఖాసీంనాయక్ పాల్గొన్నారు.

అర్వపల్లి : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని, దళారులతో రైతులు మోసపోకుండా ఉండటానికే ప్రభుత్వం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని ఎంపీపీ మన్నె రేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, రైతు బంధు సమితి జిల్లా సభ్యుడు గుండగాని సోమేష్‌గౌడ్ అన్నారు. బుధవారం మండలంలోని కోడూరులో ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ గుయ్యని బాబు, ఎంపీటీసీ గంట సుమలతయల్లయ్య, కేంద్రం నిర్వాహకుడు లింగస్వామి, పేర్ల బుచ్చయ్య, సోమయ్య, సతీష్ పాల్గొన్నారు.

ప్రతి ధాన్యం గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

మద్దిరాల : రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజనూ రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఎంపీపీ గుడ్ల ఉపేంద్ర వెంకన్న అన్నారు. బుధవారం మండల పరిధిలోని గుమ్మడవెల్లిలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు. నిర్వాహకులు రైతులకు అన్ని సౌకర్యాలను కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సరోజ, ఏఈఓ అనూష, సీసీ నాగార్జున్, కార్యదర్శి మహేష్, ఉపసర్పంచ్ తోట మురళి, బీఆర్‌ఎస్ నాయకులు తీగల వెంకన్నగౌడ్, వెంకన్న, రమేష్, లింగరాజు, హరిసింగ్, మంజ్యా, సంజీవ, రమేష్ పాల్గొన్నారు.

నాగారం : రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. బుధవారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి, నాగారంబంగ్లా, మామిడిపల్లి, పస్తాల, పసునూర్, లక్ష్మాపురం, శాంతినగర్ గ్రామాల్లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించి మాట్లాడారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం పనిచేస్తుదన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ఎంపీడీఓ శోభారాణి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ యారాల రాంరెడ్డి, ఏఓ గణేష్, ఏపీఎం ఆనంద్, ఆర్‌ఐ లక్ష్మీనర్సింహారావు, ఏఈఓలు రమ్యతేజ, సాయిరాజ్, వసిమా, సర్పంచ్‌లు యారాల నర్సింహారెడ్డి, కుంభం కర్ణాకర్, బిళ్ల పుష్పమాలసత్తిరెడ్డి, మల్యాల ఈశ్వరమ్మ, వేర్పుల సాలయ్య, కుంటపల్లి సుధాకర్, ఎస్‌కె.నాగుల్‌మీరా, ఎంపీటీసీలు బండగొర్ల నరేష్, జంపాల శోభరాజు, నాయకులు కూరం వెంకన్న, రమేష్, మల్లేష్, వెంకన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి (తుంగతుర్తి) : రైతులు కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని పీఏసీఎస్ చైర్మన్ పాలెపు చంద్రశేఖర్ కోరారు. బుధవారం మండలంలోని వెలిశాల, బండ్లపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ పానుగంటి నర్సింహారెడ్డి, సర్పంచ్‌లు ఆకుల వీరయ్య, మెతుకు సోమలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : కేసీఆర్ ప్రభుత్వం రైతుల పక్షాన ఉండి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తుందని పాత సూర్యాపేట సర్పంచ్ పన్నాల అలివేల, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మర్ల చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని పాతసూర్యాపేట గ్రామంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్‌నాయక్, సూర్యాపేట మార్కెట్ మాజీ వైస్‌చైర్మన్ ముద్దం కృష్ణారెడ్డి, గ్రామ కార్యదర్శి అనిత, ఏఈఓ శివకుమార్, ఎలయ్య, గొకని సైదులు, హరీష్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూర్ (ఎస్) : పాత సూర్యాపేటలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్


తిరుమలగిరి : వెలిశాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న చైర్మన్ చంద్రశేఖర్


చివ్వెంల : జగనాతండాలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సర్పంచ్

నల్లబ్యాడ్జీలతో పంచాయతీ కార్యదర్శుల నిరసన


చివ్వెంల : నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ బుధవారం పట్టణంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జి.నాగరాజు, భీంజా, యాకూబ్‌రెడ్డి, సరళ, సరిత, మంగ, రాధిక, కిరణ్, బాబులాల్, నాగలక్ష్మి, ఉదయ్‌కుమార్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని వినతి

పెన్‌పహాడ్ : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో జెడ్పీటీసీ మామిడి అనితకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (జేపీఎస్)లను రెగ్యులరైజ్ చేస్తూ జీఓ జారీ చేయాలన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెన్న సీతారాంరెడ్డి, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట వారు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు కె.బక్కయ్య, అశోక్‌కుమార్, సంతోష్, రజిని, నరేష్, గ్రీష్మ, కవిత పాల్గొన్నారు.

అంజయ్య హత్యకు కారకులను శిక్షించాలి

తుంగతుర్తి : మండల కేంద్రానికి చెందిన రైతు వెలుగు అంజయ్య హత్యకు కారకులైన వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లేపాక సాయిబాబా డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. వెలుగు అంజయ్యను హత్యచేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తున్నారని, దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. మృతుడికి కొన్ని ఏళ్లుగా ఆస్తి విషయంలో కుటుంబ తగాదాలు ఉన్నాయని, దీనిని ఆసరాగా చేసుకొని అధికార పార్టీకి చెందిన ఇమ్మడి సోమనర్సయ్య అతడి అనుచరులు భూమిని స్వాహా చేసేందుకు కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. బెదిరింపులకు లొంగకపోవడంతోనే వెలుగు అంజయ్యను రెండు రోజుల క్రితం హత్యచేసి, ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని ఆరోపించారు. ఆయన వెంట ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, నాగరాజు, వెంకన్న, శ్రీశైలం ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు


ఐకేపీలో రికార్డులను పరిశీలిస్తున్న తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్

నాగారం : ధాన్యం కొనుగోళ్లల్లో నిర్వాహకులు నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని తహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్ హెచ్చరించారు. బుధవారం మండల కేంద్రంలోని ఐకేపీ, వర్ధమానుకోటలో పీఏసీఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి మాట్లాడారు. రైతులు పండించిన ప్రతి ధాన్యపు గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎలక్ట్రానిక్ కాంటాల ద్వారానే ధాన్యాన్ని తూకం వేయాలని, ధాన్యం తేమశాతాన్ని పరిశీలించిన తరువాతే కొనుగోలు చేయాలని, రైతుల క్రమసంఖ్య ప్రకారం కాంటాలు నిర్వహించాలన్నారు. ఐకేపీల్లో రైతులకు ఇబ్బందులు కలగకుండా విద్యుత్ సౌకర్యం, టెంట్లు, మంచినీటి సౌకర్యం, గన్నీ బ్యాగుల కొరత లేకుండా చూడాలన్నారు. మిల్లుల దగ్గర కొర్రీలు లేకుండా రైతులు ప్యాడీక్లీనర్ ద్వారా ధాన్యాన్ని శుభ్రం చేసుకొని ఐకేపీల్లో విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలన్నారు. ఆయన వెంట ఆర్‌ఐ లక్ష్మీనర్సింహారావు, రెవెన్యూ సిబ్బంది తదితరులు ఉన్నారు.

మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలి

దురాజ్‌పల్లి(సూర్యాపేట) : మే డే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్‌లో జరిగిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల పండుగగా జరుపుకునే మే డే వేడుకల్లో అధిక సంఖ్యలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు జడ శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా గౌరవ సలహాదారుడు శ్యామల అశోక్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాజారాం, ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్, సహాయ కార్యదర్శి తిప్పరం సుధాకర్‌రెడ్డి, రాజు, కోశాధికారి రాఘవరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ప్రాజెక్టుల పేరుతో ఇసుక దోపిడీ


సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌రావు

అర్వపల్లి : రాష్ట్రంలో ప్రాజెక్టుల పేరుతో బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇసుక దోపిడీకి పాల్పడుతుందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు విమర్శించారు. మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ధాన్యం కొనుగోళ్లలో జరుగుతున్న అక్రమాలపై వెంటనే విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ కడియం రామచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షురాలు పేరాల పూలమ్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి మేడబోయిన యాదగిరి, బంగారి, నర్సింహ, దీన్‌దయాళ్, మండల అధ్యక్షుడు పగిళ్ల శంకర్, రాములు, శంకర్ పాల్గొన్నారు.

మూడు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని తాటిపాముల బిక్కేరువాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్‌ఐ శివకుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు.